భూమికి సంబంధించిన పత్రాలను చూపెడుతున్న మాజీ ఎంపీపీ కవితారెడ్డి

కోదాడ మాజీ ఎంపీపీ కవితారెడ్డిపై దాడి

● నిందితులపై కేసు నమోదు

కోదాడ రూరల్, జనవరి 30 : కోదాడ మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డిపై గ్రామానికి చెందిన పలువురు మహిళలు, పురుషులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన మంగళవారం మండలంలోని గుడిబండలో జరిగింది. స్థానికులు, మాజీ ఎంపీపీ తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో కొందరు వ్యక్తులు గుంపుగా వచ్చి నూతనంగా నిర్మించిన తమ ఇంటి గేటు తాళం పగులగొట్టేందుకు ప్రయత్నించారు. దాంతో ఏం చేస్తున్నారు ? ఇదేంటని అడిగేందుకు వెళ్లిన తనపై అలాగే అడ్డు వచ్చిన మరో వ్యక్తిపై వారు దాడికి పాల్పడినట్లు తెలిపారు. అనంతరం ఇంటి గేటు పగులగొట్టి ఆవరణలో టెంట్ వేసి నిరసనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు గుడిబండ చేరుకుని నిరసనకారులను స్టేషన్‌కు తరలించారు.

ఎవరి భూమి కాజేయలేదు : మాజీ ఎంపీపీ

ఎన్నో భూ దానాలు చేసిన నేపథ్యం ఉన్న చింతా చంద్రారెడ్డి కుటుంబం ఎవరి దగ్గర అన్యాయంగా భూములు కాజేయలేదని మాజీ ఎంపీపీ చింత కవితారెడ్డి అన్నారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సర్వే నంబర్ 452లోని 4 ఎకరాల 9 గుంటల భూమికి సంబంధించిన అన్ని పత్రాలు తమ వద్ద ఉన్నట్లు తెలిపారు. అయినా కొందరి చెప్పుడు మాటలు విని తనపైకి దాడికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదానికి సంబంధించి పెద్ద మనుషుల తీర్పులు, రాసుకున్న పత్రాలను ఆమె ఈ సందర్భంగా మీడియాకు చూపించారు. రాజకీయంగా ఎదుర్కోలేక తనపై దాడులకు పాల్పడుతున్నట్లు చెప్పారు. తన ఇంటి తాళం పగులగొట్టి తనపై దాడి చేసి ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర వహించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ ఫిర్యాదుతో పోలీసులు నిందితులపై కేసు నమోదు చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల కార్యదర్శి శెట్టి సురేశ్‌నాయుడు, కొళ్లూరి వెంకట్, రామలక్ష్మీపురం సర్పంచ్ పాముల మస్తాన్, శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్ లలిత, పిట్టల భాగ్యమ్మ, వెంకట్‌రెడ్డి, చలి గంటి వెంకట్, భిక్షం, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వంట మనుషుల శిక్షణలో మాట్లాడుతున్న జిల్లా గిరిజన సంక్షేమాభివృద్ధి అధికారి కె.శంకర్

హాస్టళ్ల శుభ్రతపై సిబ్బందికి శిక్షణ

బొడ్రాయిబజార్, జనవరి 30 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ప్రత్యేక వసతి గృహంలో మంగళవారం గిరిజన వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలల వంట మనుషులకు ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమాభివృద్ధి అధికారి కె.శంకర్, వైద్య ఆరోగ్య శాఖ మీడియా అధికారి ఎ.అంజయ్య మాట్లాడుతూ.. హాస్టళ్లలో వంట మనుషులు వంట చేసే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలిపారు. మన ఇంట్లో సొంత పిల్లలను ఎలాగైతే చూసుకుంటామో అలాగే హాస్టల్ పిల్లలను చూసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి కె.పార్థసారధి, వసతి గృహ సంక్షేమాధికారి బి.గిరిధర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది, ఆయా హాస్టళ్ల వంట మనుషులు పాల్గొన్నారు.

పెంచికల్‌దిన్నెలో డిజిటల్ తరగతి గదిని ప్రారంభించిన ఎంఈఓ చత్రునాయక్

డిజిటల్ తరగతి గది ప్రారంభం

నేరేడుచర్ల, జనవరి 30 : మండలంలోని పెంచికల్‌దిన్నె ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతి గదిని గ్రామ సర్పంచ్ సుంకర వాణిశ్రీరాంమూర్తి, ఎంపీటీసీ లింగయ్యతో కలిసి ఎంఈఓ చత్రూనాయక్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రైవేట్ పాఠశాలకు పంపించి డబ్బు వృథా చేసుకోకుండా అన్ని సౌకర్యాలతో ఉత్తమ విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలకు పంపాలని కోరారు. డిజిటల్ తరగతి గది ఏర్పాటుకు సహకరించిన దాతలు తక్కిలపాటి రవీంద్రనాథ్ ఠాగూర్, మురికినూతల సైదులు, బుర్రి శేఖర్‌ను అభినందించారు. మండల నోడల్ ఆఫీసర్ సత్యనారాయణరెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం ఎల్.శ్రీనివాస్‌రావు, హెచ్ఎం ఎస్.అనిల్‌కుమార్, మాజీ సర్పంచ్ మర్రి నాగేశ్వర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ అలవాల శ్రీధర్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలు ప్రారంభం

నేరేడుచర్ల, జనవరి 30 : నేరేడుచర్ల సబ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో ఆధార్ సేవలు తిరిగి ప్రారంభిస్తున్నట్లు పోస్ట్ ఆఫీస్ మేనేజర్ జి.వీరారెడ్డి మంగళవారం తెలిపారు. కొత్తగా ఆధార్ నమోదు, ఐదేండ్ల తర్వాత అప్‌డేట్ ఉచితంగా చేయబడుతుందని, చిరునామా, పుట్టిన తేది, పేరు, మొబైల్ నంబర్, ఈ మెయిల్ ఐడీ మార్పునకు రూ.50, ఫొటో, వేలిముద్రలు, ఐరిశ్ మార్పు కోసం రూ.100 చెల్లించాలని తెలిపారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలు ఆర్థికంగా ఎదుగాలి

● పీఏసీఎస్ చైర్మన్ రమేష్

నడిగూడెం, జనవరి 30 : మహిళలు ఎవరిపై ఆధార పడకుండా ఆర్థికంగా ఎదుగాలని పీఏసీఎస్ వైర్మన్ పుట్ట రమేశ్ అన్నారు. మంగళవారం క్రిబ్‌కో ఆధ్వర్యంలో మహిళలకు అందించిన కుట్టు మిషన్లు, చెత్త బుట్టలను పంపిణీ చేసి మాట్లాడారు. మునిరెడ్డి పాల్గొన్నారు.

మహిళకు కుట్టు మిషన్ అందిస్తున్న పీఏసీఎస్ వైర్మన్ రమేశ్

మహాత్ముడి ఆశయ సాధనలో భాగస్వాములు కావాలి

● సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, జనవరి 30 : అహింస అనే ఆయుధంతో భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహాత్మాగాంధీ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, కౌన్సిలర్లు చింతలపాటి భరత్ మహాజన్, ఆకుల కవిత, తాహేర్‌పాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీను, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పెద్దపంగు స్వరూపరాణి, వెంపటి సురేశ్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గాంధీజీ విగ్రహానికి వాసవీ, వనితా, లయన్స్ క్లబ్ సభ్యులు, నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

జిల్లా ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు, యువజన అధ్యక్షుడు మీలా వంశీ, ప్రధాన కార్యదర్శి బండారు రాజా, ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్, మీలా వాసుదేవ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని గాంధీ విగ్రహంతో పాటు బండరామారం గ్రామంలో గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తుంగతుర్తి సామాజిక కేంద్రం ఆధ్వర్యంలో లెప్రసి దినోత్సవాన్ని పురస్కరించుకుని మైనార్టీ పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం రాజకీయ చైర్మన్ తాటికొండ సీతయ్య పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకాలక్ష్మీనర్సయ్య యాదవ్, ఎంపీడీఓ ఉమేశ్, ఎంపీఓ సందీప్ కుమార్ పాల్గొన్నారు.

కోదాడ : కాంగ్రెస్ పార్టీ, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వంగవీటి రామారావు, వెంకటరత్నంబాబు, కందుల కోటేశ్వర్‌రావు, వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కోదాడ టౌన్ : పట్టణంలో గాంధీజీ విగ్రహానికి పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సెక్రటరీ ఇమ్మడి సతీశ్‌బాబు, ఎస్ఎస్.రావు పాల్గొన్నారు.

మునగాల : మునగాలలో గాంధీజీ విగ్రహానికి వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ పంగవేటి వెంకట గురుమూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ మండల అధ్యక్షుడు కాపర్తి మణికంఠకుమార్, జిల్లా కో ఆర్డినేటర్ పీవీడీ ప్రసాద్ పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గుండు శ్రీను, పందిరి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పాలకవీడు : మండల కేంద్రంలోని చౌరస్తాలో గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుండా భిక్షపతి, ధనయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని గాంధీ పార్క్ ఆర్యవైశ్య అధ్యక్షుడు పాలిశెట్టి నరసింహారావు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు ఓరుగంటి నాగేశ్వర్‌రావు, మట్టయ్య పాల్గొన్నారు.



బొడ్రాయిబజార్ : మున్సిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ

తిరుమలగిరి ఎస్ఐగా సత్యనారాయణ

తిరుమలగిరి, జనవరి 30 : తిరుమలగిరి నూతన ఎస్ఐగా సత్యనారాయణ మంగళవారం పదవీ బాధ్యతుల స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ ప్రసాద్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు.

ఎస్ఐ సత్యనారాయణ

సూర్యాపేట రూరల్ ఎస్ఐగా బాలునాయక్

సూర్యాపేట రూరల్, జనవరి 30 : సూర్యాపేట రూరల్ ఎస్ఐగా బాలునాయక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో షీ టీమ్ ఎస్ఐగా విధులు నిర్వహించిన ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు.

ఎస్ఐ బాలునాయక్

చంద్రారెడ్డి స్ఫూర్తితో ఉద్యమించాలి

● సీపీఎం

మోతె, జనవరి 30 : అమరజీవి ఎడమ చంద్రారెడ్డి స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు అన్నారు. మంగళవారం చంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో చర్లపల్లి మల్లయ్య, జిల్లేపల్లి నాగయ్య, సోమగాని మల్లయ్య, కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, దోసపాటి శ్రీను, జంపాల స్వరాజ్యం, ఎడమ పద్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

నేడు మేళ్లచెర్వులో పశు వైద్య శిబిరం

మేళ్లచెర్వు, జనవరి 30 : మై హోం సిమెంట్ ఇండస్ట్రీస్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పశు వైద్య కేంద్రంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల పశు వైద్యాధికారి ఉషారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సతో పాటు పెరటి కోళ్లు, పెంపుడు కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలు వేసి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.

పస్తాల సర్పంచ్‌కు సన్మానం

నాగారం, జనవరి 30 : సర్పంచుల పదవీ కాలం నేటితో ముగియనున్నది. మండలంలోని పస్తాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మల్యాల ఈశ్వర మ్మానాగయ్య, ఉప సర్పంచ్ చిత్తలూరి రమేశ్, ఎంపీటీసీ బండగొర్ల నరేశ్‌యాదవ్‌తో పాటు వార్డు సభ్యులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : లింగగిరిలో విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న మండల వైద్యాధికారి సన

కుష్టు నిర్మూలనకు కృషి చేయాలి

● మండల వైద్యాధికారి సన

హుజూర్‌నగర్ రూరల్, జనవరి 30 : కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రజలు కృషి చేయాలని మండల వైద్యాధికారి సన అన్నారు. మండలంలోని లింగగిరిలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు కుష్టు వ్యాధిపైన అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాధి నివారణకు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో మందులు ఉచితంగా లభిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు నూర్జహాన్ బేగం, పద్మ, శ్రీనివాస్, ఇందిరాల రామకృష్ణ, అలివేలు మంగ, ఆశ కార్యకర్తలు స్వరూప, ముబారక్ పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం కెజీబీవీ స్కూల్‌లో కుష్ఠు వ్యాధి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. చర్మంపై ఏ రకమైన మచ్చలు ఉన్నా వెంటనే ఆరోగ్య కార్యకర్తలను, ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో సీహెచ్ఓ చరణ్, ఎంపీహెచ్ఎస్ జ్యోతి, ఎస్ఓ నాగమణి పాల్గొన్నారు.

తిరుమలగిరి : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పీహెచ్‌సీ సిబ్బంది విద్యార్థులకు స్పర్శ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వందన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 13 వరకు స్పర్శ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. గ్రామాల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు, ప్రజలకు శరీరంపై స్పర్శలేని మచ్చలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ఓ బిచ్చునాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మఠంపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు స్థానిక పాఠశాలలో కుష్ఠు వ్యాధి లక్షణాలు, నిర్మూలనపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎం సురేశ్, హోమియోపతి డాక్టర్ శ్రావ్య, డాక్టర్ మమత, సూపర్‌వైజర్ నాగేంద్ర పాల్గొన్నారు.

పోతుగంటి వీరాచారికి అంతర్జాతీయ గౌరవ పురస్కారం

బొడ్రాయిబజార్, జనవరి 30 : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన కవి, సామాజికవేత్త పోతుగంటి వీరాచారికి అంతర్జాతీయ గౌరవ పురస్కారం లభించింది. సోమవారం రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సిటీ కల్చరల్ సెంటర్‌లో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైడ్ ఆఫ్ భారత్ అవార్డ్స్ అండ్ హనరరీ డాక్టరేట్ అవార్డ్ వేడుకలో వీరాచారి ఈ పురస్కారం అందుకున్నారు. తెలంగాణలో సాహిత్య, సామాజిక సేవలో వీరాచారి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ మాజీ డైరెక్టర్ యాదయ్య, ఆల్ ఇండియా ఓబీసీ రైల్వే ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు గుంజి నాగేశ్వర్‌రావు, మనం ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాకేశ్, డాక్టర్ జార్జ్‌కుమార్ పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న వీరాచారి

పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

● తాసీల్దార్ అమీన్‌సింగ్

విద్యార్థులకు ప్యాడ్లు అందజేస్తున్న తాసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల, జనవరి 30 : పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతతో పాటు 10 జీపీఏ సాధించాలని తాసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించి ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేకాడుతున్న ఆరుగురి అరెస్ట్

పాలకవీడు, జనవరి 30 : మండలంలోని జాన్‌పహాడ్ దర్గా గ్రామంలో వక్ఫ్ బోర్డు కాంట్రాక్టర్ కార్యాలయంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.5,250 స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం ఎస్ఐ లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లాకు చెందిన అబ్దుల్ గఫార్, సంగారెడ్డి కృష్ణారెడ్డి, మూలింటి సాయిలు, కెంపుల సాయిలు, గౌరారం విష్ణువర్ధన్, ఉండవల్లి నానిబాబు సైదులు బాబా దర్శనానికి వచ్చినట్లు తెలిపారు. దర్శనం అనంతరం వక్ఫ్ బోర్డు కాంట్రాక్ట్ కార్యాలయంలో పేకాట ఆడుతుండగా సమాచారం మేరకు రైడ్ చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు.

కుతుబ్‌షాపురంలో..

గరిడేపల్లి : మండలంలోని కుతుబ్‌షాపురం గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు రైడ్ చేసి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. మరో ఎనిమిది మంది పారిపోయారు. మూడు మొబైల్ ఫోన్లు, రెండు బైక్‌లు, రూ.2,030 ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పి.వెంకట్‌రెడ్డి తెలిపారు.

శాంతినగర్‌లో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యం

● ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

అనంతగిరి, జనవరి 30 : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. శాంతినగర్‌లో ఎంపీ నిధులు రూ.8 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు పనులు, పాత గోల్‌తండాలో రూ.4 లక్షలతో సీసీ రోడ్డు పనులు, వసంతాపురంలో రూ.4 లక్షలతో సీసీ రోడ్డు పనులు, ఖానాపురం ఆవాసం అజ్మీరాతండాలో రూ.4 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు ప్రారంభించారు. అనంతరం అమీనాబాద్‌లో దాతల సహకారంతో రూ.5 లక్షల అంచనా వ్యయంతో సీతారామచంద్ర స్వామి ముఖద్వారం, సీసీ రోడ్డు నిర్మాణం, త్రిపురవరం సీఎస్ఆర్ నిధులు రూ.12 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులు, అదే గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలతో నిర్మించనున్న అంతర్గత డ్రైనేజీ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీ నిర్మాణాలను చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఎంపీడీఓ విజయ, ఎంపీపీ మండూరు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కొణతం ఉమాశ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైర్మన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి, డీఈ సతీశ్‌బాబు, జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి కల్యాణ్ చక్రవర్తి, సర్పంచులు కూరపాటి భూపతి, బద్దం కృష్ణారెడ్డి, బానోతు నాగార్జున, పులిగండ్ల శ్రీనివాస్‌రావు, జొన్నలగడ్డ శ్రీనివాస్‌రావు, మందడి వీరమ్మరంగారెడ్డి, లింగారాజేశ్వరరెడ్డి, ఎంపీటీసీలు కరిష అనూష, అజ్మీర బుజ్జి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మోడల్ కాలనీకి నిధుల మంజూరుపై హర్షం

హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్, జనవరి 30 : హుజూర్‌నగర్‌లోని మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణానికి రూ.74.80 కోట్లు మంజూరు చేయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణంలోని ప్రధాన రహదారిలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫ్లెక్సీకి కాంగ్రెస్ శ్రేణులు క్షీరాభిషేకం చేశాయి. పేదల సొంతింటి కలను నిజం చేసినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లి ఖార్జున, అజిజ్ పాషా, సుబ్బారాజు, సైదులు, మల్లయ్య, కౌన్సిలర్ శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా జేమ్స్

సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ

బొడ్రాయిబజార్, జనవరి 30 : సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ అధ్యక్షుడి డాక్టర్ జలగం జేమ్స్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక మన్నా చర్చి ఆవరణలో పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవాధ్యక్షుడు బిషప్ సీహెచ్.సాల్మన్‌రాజు, బిషప్ దుర్గం ప్రభాకర్, గౌరవ సలహాదారులు డాక్టర్ రెమడాల రూబెన్, బొక్క ఏలియరాజు, పాస్టర్ రాజబాబు ఆధ్వర్యంలో ఎన్నికను నిర్వహించారు. కమిటీ ఉపాధ్యక్షులుగా పాల్వాయి కొర్నేలి, మామిడి క్రిస్టోఫర్, ప్రధాన కార్యదర్శిగా బానోతు సామెల్, సహాయ కార్యదర్శిగా ఆర్.మోజెస్, మిద్దె నతనియేల్, కోశాధికారిగా శాగా యాకోబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొజ్జ ప్రశాంత్‌కుమార్, కో-కన్వీనర్‌గా సైదానాయక్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఐ.గాబ్రియేల్, ప్రధాన కార్యదర్శి దరావత్ లాకునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లు జాన్‌పాల్, కోశాధికారి ఆర్.స్పర్జన్‌రాజు, కన్వీనర్ వి.పిలిప్ పాల్గొన్నారు.

సాగర్ నీటితో చెరువులు నింపాలి

● సీపీఐ

గరిడేపల్లి, జనవరి 30 : నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి చెరువులను నింపాలని సీపీఎం నాయకులు అన్నారు. ఈ మేరకు మంగళవారం సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో తాసీల్దార్ బి.కవితకు వినతి పత్రం అందజేశారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రైతుల బాధలు ప్రభుత్వం అర్థం చేసుకుని సాగర్ నీటిని అన్ని మేజర్‌లకు విడుదల చేసి చెరువులు, బావులను నింపాలన్నారు. అప్పుడే భూగర్భ జలాలు బాగా పెరిగి పంటలు చేతికందుతాయన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు త్రిపురం సుధాకర్‌రెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, నాయకులు అంజిరెడ్డి, అప్పయ్య, సైదులు, లింగరాజు పాల్గొన్నారు.

మోతె ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ కమిటీ

మోతె, జనవరి 30 : మోతె మండల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ 2024 నూతన కార్యవర్గాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వేముల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కాంపాటి మురళీధర్, కోశాధికారిగా నవీలె లింగయ్య, ఉపాధ్యక్షుడిగా శేఖర్, సహాయ కార్యదర్శిగా దండగుల మధు, సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కూకట్ల లాలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగూరి యాదగిరి, బండారు ల